ప్రత్యేకంగా మండల విద్యాఖాధికారులు & ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కొరకు

# " Palnadu.stuap.org " STU WEBSITE ప్రారంభం

....శ్రీ సి.హెచ్.జోసఫ్ సుధీర్‌బాబు--రాష్ట్ర అధ్యక్షులు

ది.24-01-2018 సాయంత్రం యస్.టి.యు. రాష్ట్ర కార్యాలయము, విజయవాడ నందు గుంటూరు జిల్లా,పల్నాడు ప్రాంతము,పిడుగురాళ్ళకు చెందిన సీనియరు కార్యకర్తలు **శ్రీ డి.దేవరత్నం** మరియు శ్రీ **షేక్ మహమ్మద్ రఫీ** గార్ల సంయుక్త కృషితో ప్రత్యేకంగా **మండల విద్యాఖాధికారులు మరియు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల యొక్క విధినిర్వహణ పరిపాలనా సౌలభ్యం కొరకు గౌరవనీయులైన పశ్చిమ రాయలశీమ ఉపాధ్యాయ నియోజక వర్గ యం.యల్.సి శ్రీ కత్తి నరసింహారెడ్డి గారి చేతుల మీదుగ " Palnadu.stuap.org " STU WEBSITE ప్రారంభించియున్నారని** ఒక ప్రకటనలో **" రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సి.హెచ్.సుధీర్‌బాబు "** గారు తెలియచేసియున్నారు.

ఈ వెబ్‌సైట్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణలో పనిచేయు ఉపాధ్యాయుల కొరకు మరియు మండల పరిషత్ పాఠశాలల్లో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో పని చేయు ఉపాధ్యాయుల కొరకు విడి,విడిగా అవసరమైనటువంటి ఉపాధ్యాయుల యొక్క అన్ని రకాల దరఖాస్తు నమూనాలు; డి.డి.ఓ. యొక్క కవరింగు లెటర్లు, ఉత్తర్వులు, నిర్ణీత ప్రొఫార్మాలు, బదిలీలు, పదోన్నతులకు సంబంధించి జాయినింగు, రిలీవింగు ఉత్తర్వులు, అధికారులకు తెలియచేయు రిపోర్టులు, జడ్.పి.పి.యఫ్, ఎ.పి.జి.యల్.ఐ చెందిన లోన్లు ప్రతిపాదనలు,నూతన, అదనపుబాండ్లు ప్రతిపాదనలు,అటెస్టేషన్,సర్వీసు రెగ్యులరైజేషన్, ట్రెజరీ ఐ.డి., అప్లికేషన్స్ మరియు పెన్షనరీ సదుపాయములకు ( **సర్వీసు & ఫ్యామిలీ** ) చెందిన ప్రతిపాదనలు వగైరా ............ చెందినవి అన్ని ఈ వెబ్‌సైట్ నందు పొందు పరచటమైనది. ఈ వెబ్‌సైట్ అనేది మండల, జిల్లా స్థాయి కార్యవర్గసభ్యులకు ఒక దిక్సూచిగా ఉంటూ మండల విద్యాశాఖాధికారులకు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయుల సర్వీసుపరమైన అన్ని విషయంలో సహకారాలు,సూచనలు అందించుటకు చాలా ఉపయోగముగా ఉంటుంది అనుటలోఅతిశయోక్తి లేదు.

ఈ వెబ్‌సైట్‌ను ఉపయోగించుటలో అధికారులకు చాలా సమయము కలిసివస్తుంది మరియు ఏ ఉపాధ్యాయులు కాని,డి.డి.ఓలు కాని ఎవ్వరిమీద ఆధారపడకుండా పాఠశాలనిర్వహణ సక్రమంగా జరుగుటకు తదనుగుణంగా విద్యార్థులకు ఎక్కువ సమయం కేటాయించి వారి అభివృద్ధికి దోహదపడునని ఆశిస్తున్నాం.

ఇంకనూ ఈ వెబ్‌సైట్ నిర్వహణ విషయంలో ఇంకా అభివృద్ధి చేయుటకు మీ విలువైన సలహాలు , సూచనలు ఇవ్వగలరని సంఘపక్షాన వినయపూర్వకంగా వేడుకొనుచున్నాము.

ఇట్లు,

శ్రీ డి. దేవరత్నం,స్కూలు అసిస్టెంట్, జి.ప.ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి, పిడుగురాళ్ళ- 9949407437